


## విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



పోస్టుకార్డులతో నిరసన తెలుపుతున్న విద్యార్థులు

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 18 : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకురాలు దాసరి ఉష డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దపల్లి శ్రేయా ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సమస్యల సాధనకు చేపట్టిన పోస్టు కార్డు ఉద్యమానికి దాసరి ఉష మద్దతు పలికారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రజలను, విద్యార్థులను మభ్యపెట్టేందుకు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చిందని ఆరోపించారు. ఇప్పటికైనా విద్యార్థులను సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



పోస్టుకార్డులు పంపుతున్న ఉద్యమకారులు

మంథని, ఫిబ్రవరి 18: ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి న్యాయం చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షుడు కాసిపేట సాంబయ్య, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయకుమార్ అన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మంథనిలోని పోస్టాఫీస్ ద్వారా పోస్ట్ కార్డులను సీఎం రేవంత్‌రెడ్డికి మంగళవారం పంపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2023 డిసెంబర్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అనేక సభల్లో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, ఇండ్లు నిర్మించుకునేందుకు రూ. 10 లక్షలు, ఫ్రీ బస్సు పాసు, రైల్వే పాసు, రూ. 25 వేల పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చారని, వాటిని వెంటనే అమలు చేసి తెలంగాణ ఉద్యమకారులకు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుర్రం దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, సీనియర్ నాయకులు మిర్యాల రామ్‌రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి గోగుల రాజిరెడ్డి, మహిళా మండలి అధ్యక్షురాలు మబ్బు ఓదెమ్మ, ముత్తారం మండల అధ్యక్షుడు బండారి సుధాకర్, ప్రధాన కార్యదర్శి మల్యాల శంకర్, తోకల మల్లేష్, మంథని సంపత్, ముస్కే శ్వరమ్మ, బర్ల నరేశ్ పాల్గొన్నారు

## రిటైర్డ్ కార్మికులకు సన్మానం

పాలకుర్తి, ఫిబ్రవరి18: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారంలో సుధీర్ఘ కాలం పనిచేసి ఉద్యోగ విమరణ పొందిన ముగ్గురు కార్మికులను యాజమాన్యం, గుర్తింపు కార్మికసంఘం మంగళవాం సంయుక్తంగా సన్మానించింది. కాంట్రాక్టు కార్మికులు నందినారాయణ, పన్నాలసాంబయ్య, గొట్టె కనుకయ్య ఉద్యోగ విమరణ పొందారు. హెచ్ఆర్ అధికారులు కర్ణకంటి సదానందం, కట్టేకోల శ్యాంసుందర్‌రావు, బత్తుల విజయ, గుర్తింపు సంఘం ప్రధానకార్యదర్శి మాదాసుశ్రీనివాస్, ముఖ్యసలహాదారులు బత్తినిసతీశ్ గౌడ్, తీగల తిరుపతి, పూసలప్రసాద్, సాదిక్, దాసరి శ్రీనివాస్, పెసరిశ్రీదర్, రామసెస్ మౌర్య, గాండ్ల వెంకటేశ్, కాంట్రాక్టర్లు ఉపేందర్, గుడ్డురాయ్, ఎల్ గోవింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారు చేసినా.. అమ్మినా చర్యలు

ముత్తారం, ఫిబ్రవరి 18: గ్రామాల్లో నిషేధిత గుడుంబా తయారు చేసినా, అమ్మినా కఠిన చర్యలు తప్పవని మంథని ఎక్సైజ్ ఎస్ఐ సాయి కుమార్ హెచ్చరించారు. మంగళవారం మండలంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పక్కా సమాచారం మేరకు మండలంలోని లక్కారం, కాశిపల్లి, సర్వారం, పోతారం, పారుపల్లి, ముత్తారం గ్రామాల్లో అనుమానిత వ్యక్తుల ఇండ్లలో తనిఖీలు నిర్వహించారు. లక్కారం గ్రామంలో ఒక మహిళ గుడుంబా అమ్మకాలు జరుపుతుండగా పట్టుకుని కేసు నమోదు చేసి, తన వద్ద నుంచి సుమారు నాలుగు లీటర్ల నాటు సారాయిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. గతంలో తాడిచర్ల నుంచి ముతారం మండలానికి నాటు సారా రవాణా చేస్తూ పట్టుబడిన అజ్మీరా మాలతి, అజ్మీరా నాయుడులను తహసీల్దార్ ఎదుట ఒక సంవత్సర కాలానికి లక్ష రూపాయల వ్యక్తిగత పూచీకత్తుతో బైండోవర్ చేసినట్లు తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా నాటు సారా అమ్మకాలు జరిపినా, రవాణా తయారీ చేసిన 8712658820 కు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారాన్ని తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీల్లో సిబ్బంది రాజ్ కుమార్, శ్రీనివాస్, శ్యామ్, రవి పాల్గొన్నారు.



విద్యార్థులను పరీక్షిస్తున్న డాక్టర్

## దంత వైద్య పరీక్షలు

రామగిరి, ఫిబ్రవరి 18: మండలంలోని బేగంపేట సాయి ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, హెచ్ఎం బర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోదావరిఖని శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ సహకారంతో మంగళవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 150 మంది విద్యార్థులు, 50 మంది తల్లిదండ్రులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. నోటి ఆరోగ్యం సంపూర్ణ ఆరోగ్యానికి రక్ష అన్నారు. దంత రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఇన్‌ఛార్జి ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శత చండీ మహాయాగం



ఆశీర్వచనాలు అందజేస్తున్న వేద పండితులు

కోల్‌సిటీ, ఫిబ్రవరి 18: గోదావరిఖని జవహర్ నగర్‌లో గల శ్రీ జయదుర్గాదేవి ఆలయంలో లోక కల్యాణార్థం తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేపట్టిన మహారుద్ర సహిత శత చండీ మహాయాగం వైభవంగా కొనసాగుతుంది. ఐదో రోజు మంగళవారం రామగుండం, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్‌లు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి సన్నిధిలో వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం వారిని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అమ్మవారి శేష వస్త్రములతోని ఘనంగా సన్మానించారు. కాగా, శత చండీయాగం ముగింపు రోజైన బుధవారం నాడు సామూహిక సత్యనారాయణ వ్రతాలు, అన్న ప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో ఒకరికి తీవ్ర గాయాలు

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి18: ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ , విద్యుత్ లైన్ సరిచేస్తుండగా పెగడపల్లి కి చెందిన పిక్కల కొమురయ్య షాక్‌కు గురై తీవ్ర గాయాలపాలయ్యాడు. చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న కొమురయ్యను కుటుంబ సభ్యులు చికిత్స కోసం హైదరాబాద్ దవాఖానకు తరలించారు. పెగడపల్లి గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజు సవరించాలని అక్కడి ఓ రైతు కొమురయ్యను కోరాడు. కొమురయ్య ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కి ఫ్యూజ్ సరి చేస్తుండగా, ప్రమాదవశాత్తు షాక్ తగలడంతో తీవ్ర గాయాల పాలై కిందపడ్డాడు. బాధితుడిని అక్కడి రైతు వెంటనే కరీంనగర్ దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. కొమురయ్య చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. గతంలో కూడా కాల్వశ్రీరాంపూర్ లో ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి విద్యుత్‌షాక్ కు గురై ప్రాణాలతో బయటపడ్డాడు. మండలంలో రెగ్యులర్ ఉద్యోగులు చేయాల్సిన పనులను సరైన సమయంలో చేయకపోవడం వల్ల రైతులు ఇలా ప్రయివేటు వ్యక్తులను ఆశ్రయించడంవల్లనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు ధృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## బీమాతో భరోసా

పెద్దపల్లి, ఫిబ్రవరి18: జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా తప్పని సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. టీఎస్‌జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆ యూనియన్ జర్నలిస్టులకు రూ. 5లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించారు. ఈమేరకు మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ బీమా పత్రాలను జర్నలిస్టులకు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, నిత్యం విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతున్నారని,.ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇక్కడ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవునూరి సంపత్ న్నారు.

## ఓటు హక్కు నియోగించుకోవాలి

మంథని రూరల్, ఫిబ్రవరి18: పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్, మంథని నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కో ఆర్డినేటర్ ఐత ప్రకాశ్ రెడ్డి అన్నారు. మండలంలోని సూరయ్యపల్లి పరిధిలో గల మేరిమీడియా, అలోక్ పబ్లిక్ స్కూళ్లలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి తరపున మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డికి వేసి పట్టం కట్టాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సకాలంలో పన్నులుచెల్లించాలి

మంథని, ఫిబ్రవరి 18: మంథని మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లోని ప్రజలు తమ ఇంటి పన్నులు అదే విధంగా వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ రిన్యువల్ చేయించుకోవాలని మున్సిపల్ కమీషనర్ మనోహర్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఇంటి పన్నులను మార్చి 31వ తేదీ లోపు చెల్లించాలని, వ్యాపారరులు ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోవాలని, అదే విధంగా ట్రేడ్ లైసెన్స్ తీసుకున్న వారు సైతం రిన్యువల్ చేయించుకోవాలని లేన్నారు.

## తనిఖీలు

ముత్తారం, ఫిబ్రవరి 18: లక్కారం లో ఎరువులు, విత్తనాల దుకాణాల్లో ఏవో జె. అనూష మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో నిల్వ ఉన్న ఎరువులు పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. ఎవరైనా నిషేధిత, నానిరకం ఎరువులు, విత్తనాలను రైతులకు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్ణీత ధరల ప్రకారమే విక్రయించాలని ఏవో సూచించారు.



రిజిస్టర్ తనిఖీ చేస్తున్న ఏవో అనూష

## వరి పంటల పరిశీలన

అంతర్గాం, ఫిబ్రవరి 18: ఎల్లంపల్లి, సోమనపల్లి, ఆకెనపల్లి తదితర గ్రామాల్లో ఏవో సతీశ్ మంగళవారం క్షేత్ర స్థాయిలో వరి పంటలను పరిశీలించారు. అక్కడక్కడ పసుపు వర్ణంలోకి మారడాన్ని గుర్తించారు. నివారణ చర్యలపై రైతులకు సలహాలు సూచనలు చేశారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## మహిళ హత్య కేసులో నిందితుడి అరెస్ట్

పాలకుర్తి, ఫిబ్రవరి18: పాలకుర్తి మండలం జీడీనగర్‌కు చెందిన శివరాత్రి పోచమ్మ(65)ను హత్య చేసిన నిందితుడిని బసంత్‌నగర్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. బసంత్‌నగర్ ఎస్ఐ స్వామి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జీడీనగర్ చెందిన శివరాత్రి పోషమ్మ(65) భర్త 20 ఏళ్ల క్రితం చనిపోయాడు. కొడుకును రామగుండంలో ఉంచి జీడీనగర్‌లో కూలీ పనులు చేసుకుంటుంది. కేశోరాం సిమెంట్ కర్మాగారంలో వెల్డర్‌గా పని చేస్తున్న ధర్మపురి శ్రీనివాస్‌కు పోచమ్మతో ఏర్పడిన పరిచయం సహజీవనానికి దారి తీసింది. కొంత కాలానికి పోషమ్మ తన ఇంటి సమీపంలో ఉన్న పర్వతం కిష్టయ్యతో సన్నిహితంగా ఉండడాన్ని చూసి శ్రీనివాస్ గొడవకు దిగాడు. ఈనెల 9న ఇద్దరు మద్యం తాగిన అనంతరం జీడీనగర్‌లోని శివారు ప్రాంతానికి తీసుకెళ్లి కర్రతో తలపైకొట్టగా పోషమ్మ చనిపోయింది. ఆమెపై పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు. సగం కాలిపోయిన శవాన్ని ఈనెల14న గమనించిన స్థానికులు పోషమ్మదిగా గుర్తించారు. మృతురాలి కుమారుడు అంజి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసునమోదు చేసుకున్నారు. దర్యాప్తులో శ్రీనివాస్ నేరాన్ని ఒప్పుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఎస్ఐ స్వామి, కానిస్టేబుళ్లు శివకుమార్, సురేశ్, శ్రీనివాస్‌లను పెద్దపల్లి సీఐ కే ప్రవీణ్‌కుమార్ అభినందించారు.

## మానవత్వం చాటుకున్న పోలీసులు



సాయం అందజేస్తున్న ఏసీపీ కృష్ణ

ఓదెల, ఫిబ్రవరి 18: కొలనూర్‌లో సోమవారం సాయంత్రం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని ఇంట్లోని సామగ్రి కాలిపోయిన మాజీ హోంగార్డు మాటూరి విజయ్ కుటుంబానికి పోలీసులు చేయూతనందించారు. మాజీ హోంగార్డు విజయ్ హత్యకు గురికాగా, అతని కుటుంబం పేదరికంతో ఇబ్బంది పడుతున్నది. ఆ కుటుంబ సభ్యులు ఎవరూ లేని సమయంలో నిప్పంటుకుని ఇంట్లోని వస్తువులు, సామగ్రి కాలి బుడిదయ్యాయి. దీంతో ఆ కుటుంబం నిరాశ్రులయ్యారు. స్పందించిన పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ ఆ కుటుంబానికి రూ. 10వేలు, బియ్యం, నిత్యావసర సరుకులను మంగళవారం విజయ్ భార్య స్వర్ణలత, పిల్లలకు అందజేశారు. మాజీ హోంగార్డు కుటుంబానికి పోలీసులు చేయూతను అందించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేశ్ సిబ్బంది పాల్గొన్నారు.